సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 26 | మార్చి | 2025 | పేజీలు : 18



ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు

# పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



5 లో



# భానుడి భగభగ
# జీవాల విలవిల..!

- మూగ జీవాల రోదన • చెరువుల్లో నీరంతా ఖాళీ
- పెరుగుతున్న ఎండ వేడిమి
- పశుపక్ష్యాదుల దాహార్తికి కష్టం
- చల్లని పానీయాల వైపు జనం మొగ్గు

దేవరుప్పుల మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య): మార్చి నెలలోనే ఎండను తాళలేక మూగజీవాలు పడుతున్న రోదన చూడలేక ఉంది. నీరు లభ్యం కాక గొంతెండి పరితపిస్తున్నాయి. దేవరుప్పుల మండల మిగతా 2లో..



# 'ఉపాధి'కి రక్షణేది?

ఉపాధి కూలీలకు

వేసవి తిప్పలు

నిలువ నీడ..

తాగునీరు లేక అవస్థలు

కానరాని టెంట్లు, మెడికల్ కిట్లు

2 లో



---

ఎన్ కౌంటర్‌లో సుధీర్ అలియాస్

## అంకేశ్వరం సారయ్య మృతి

కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తింపు!

ఏరి యా కమిటీ సభ్యులుగా పని చేస్తున్న సారయ్య పై 25 లక్షల రివార్డ్



6 లో

## పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ..

ఇద్దరు మహిళలు దుర్మరణం 4లో..



రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య

రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్, జిల్లా కలెక్టర్ కుడా ఛైర్మెన్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ

నేటి నుండి మూడు రోజుల పాటు కొన సాగనున్న మేళా

వివిధ జిల్లాలకు చెందిన 50 వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు

4 లో

## పలుగు పార పట్టిన కలెక్టర్



8 లో

# 'ఉపాధి'కి రక్షణేది?



భీమదేవరపల్లి, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఉపాధి హామీ కూలీల కష్టం వర్ణనాతీతంగా మారింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీసం టెంట్లు కూడా అందుబాటులో ఉండడం లేదు. దాహం తీర్చుకు నేందుకు మంచి నీటి వసతి కూడా కల్పించకపోవడం పై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతుంది.

## మరిచిన బాగోగులు..

వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తోంది. అక్రమాలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాంకేతికతను రూపొందించింది. అంతేకాక ఇటీవలే కూలీ రేట్లను కూడా పెంచింది. ఇంత వరకు బాగానే ఉన్నా, కూలీల బాగోగులపై శ్రద్ధను మరిచింది. పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టకపోవ డంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు భగభగమనడంతో కూలీలు త్వరగా నీరసించి ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. ప్రతి పది మంది సభ్యుల గ్రూపునకు ఒక టెంటు, గడ్డ పలుగులు, పారలు, బేసన్లు, ఇతర సామాగ్రి అందించాల్సి ఉండగా ఇవేమీ కనిపించడం లేదు. కూలీలు సొంత సామగ్రితో పని చేసుకుంటూ వెళ్తున్నారు.

## సౌకర్యాలు శూన్యం..

ఉపాధి హామీ పథకం ప్రారంభంలో పని ప్రదేశాల్లో తాగునీరు అంది చేందుకు ప్రత్యేకంగా కూలీలను నియమించేవారు. రోజుకు నీళ్ల కోసం రూ.5 ప్రభుత్వమే భరిస్తుందని, ఇంకా కావాల్సిన వారు ఎవరికి వాళ్లు తెచ్చుకో వాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కూలీలు ఇంటి దగ్గర నుంచి పని ప్రదేశానికి సుమారు మూడు నుంచి ఐదు కిలోమీటర్లు నడవవలసి ఉండగా వారి వెంట తీసుకువెళ్లే లీటర్ రెండు లీటర్ల నీళ్లు పని ప్రదేశానికి వచ్చేలోపు ఖాళీ అవుతున్నాయి. డబ్బాల్లో మిగిలిన నీళ్లు కూడా వేడెక్కడంతో సరిగ్గా తాగకుండా ఎండలోనే పని చేస్తున్నారు. వడదెబ్బ తగలకుండా గతంలో మజ్జిగ పంపిణీ జరిగినప్పటికీ, ప్రస్తుతం ఆ కార్యక్రమం కూడా నిలిపివేశారు. ఉపాధి కూలీలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు.



## సమయం కాకముందే ఇంటి బాట




ఇనుగుర్తి, మార్చి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో గత కొద్ది దశాబ్దాలుగా ఉన్నటువంటి ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుండి తండాల నుండి గ్రామస్తులు పశువులను చికిత్స నిమిత్తం పశు వైద్య కేంద్రానికి తీసుకొస్తూ ఉంటారు వాటికి స్థానిక పశువైద్యాధికారి చికిత్స చేస్తుంటారు. ఇది అంతా బానే ఉంది కానీ ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి మాత్రం సమయం కాకముందే మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత ఇంటి బాట పడుతున్నారు. ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించకపోవడంతో ఇదే అదునగా భావించి గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా వెటర్నరీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారిని వివరణ కోరగా సమయపాలన పాటించని పశువైద్యాధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. పశువైద్యాధికారులకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడితే ఇలాంటి వాటికి ముగింపు పలకవచ్చని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## దామెర పోలీస్ స్టేషన్ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




దామెర సూర్య(మేజర్ న్యూస్): దామెర పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ సంద ర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ కి సంబంధించిన రికార్డులను,పోలీస్ కమిషనర్ పరిశీలించడం,స్టేషన్ నందు విధులునిర్వహిస్తున్న సిబ్బంది వివరాలతో పాటు,పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా ఎలాంటి నేరాలకు సంబంధించిన కేసులు నమోదవుతాయని, ఎలాంటి గొడవలు అధికంగా జరుగు తాయని,ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారని వారిని ఎలా తనిఖీ చేసారని,అలాగే స్టేషన్ అధికారియొక్క రోజువారి వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ నెలకోసారి తప్పనిసరిగా స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతు లపై చుట్టు ప్రక్కల వారిని ఆరా తీయాలని,మత్తు పదార్థాలు,సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,పోలీస్ స్టేషన్కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారికి సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్జోన్ డిసిపి అంకిత్కుమార్,ట్రైని ఐపిఎస్ పి మనన్భట్, పరకాల ఏసిపి సతీష్బాబు,పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు,ఎస్ ఐ కొంక అశోక్,సిబ్బంది వున్నారు.

# భానుడి భగభగ.. జీవాల విలవిల..!

మొదటి పేజీ తరువాయి..

సమీపంలోని కోతులు, వీధిలో తిరిగే కుక్కలు, పశుపక్ష్యాదులు, తదితర మూగ జీవులు ఇండ్లలోకి, వీధుల్లోకి వెళ్లి దాహం తీర్చుకుంటున్నాయి. మూగజీవుల కష్టాన్ని గుర్తించి నీటి కుంటలను తవ్వించి అందులో నీరు వదిలి పశుపక్ష్యాదులకు, తదితర జీవాలకు తాగునీటిని ప్రభుత్వం అందించే సౌలభ్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పెరుగుతున్న ఎండ వేడిమి..

జిల్లాలో వేసవి ఎండ వేడిమి నానాటికి అధికం అవుతోంది. ఎండ తీవ్రత ఇప్పటికే అధిక సెల్సియస్ కు చేరుకుంది. ప్రజలు ఎండ తీవ్రతకు తాళలేక ఉదయం 11 గంటలు దాటితే ఇంటి నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. పిల్లలు, వయోవృద్ధులు ఎండకు జడిసి బయటకు రావడం లేదు. వడదెబ్బ తగులుతుందని భయపడుతున్నారు. నీరు లభించక పశు పక్ష్యాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. 10 గంటలకు సూర్యుడి ప్రతాపం మొదలైతే సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతోంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఎండ తీవ్రత అధికంగానే ఉందని చెప్పవచ్చు. పగలంతా వేడెక్కిన భూమి, ఈ మార్చిలో అంతంతమాత్రంగా ఉండే చలి, ఇంకొన్నాళ్లు రాత్రయితే వేడిమి సెగకు ఇళ్లలోనూ ఉండలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెల ఆరంభంలోనే ఈ విధంగా ఉంటే ఇక ఏప్రిల్, మే నెలలో మరింత అధికమయ్యే అవకాశం ఉంది. చెరువులు, కుంటల్లో ఇప్పటికే నీరు ఇంకి పోయి అంతర్జలాల స్థాయి కూడా తగ్గుముఖం పడుతోంది.

## పేదల ఫ్రిడ్జికి డిమాండ్..





ఎండాకాలం వచ్చిందంటే పేదవాడి ఫ్రిడ్జ్ (కూజా, కుండ)కి డిమాండ్ అధికంగా ఉంటుంది. మట్టితో తయారు చేసిన ఈ కుండలు, కూజాలను కొనడానికి పేద, ధనిక తేడా లేకుండా అందరు వస్తున్నారు. మట్టితో తయారు చేసిన వీటిలోని నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని ధనికులు సైతం వీటిని కొనుగోలు చేస్తున్నారు. మట్టి బాటిళ్లు, కూజాలను కూడా కొనుగోలుదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేసి విక్రయిస్తున్నారు.

## ఎండ వేడిమికి ప్రత్యామ్నాయ దిశగా ప్రజలు..

రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉంటాయి. ఉగాది దాటితే ఎండ తీవ్రత మరింత అధికమవుతుం దని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈసారి ఖరీఫ్ లో వర్షపాతం తక్కువగా నమోదైంది. ప్రస్తుతానికి తాగునీటి సమస్య అంతగా లేకున్నా రాబోయే రోజుల్లో తీవ్రమయ్యే అవకాశం ఉంది. దాహం తీర్చుకోవడానికి ప్రజలు చల్లని పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. మధ్యాహ్న సమయంలో చల్లని చెరకురసం, కూల్ డ్రింకు షాపులు, ఐస్ క్రీం పార్లర్లు కిటకిటలాడుతున్నాయి. నిమ్మకాయ సోడా, జ్యూస్, లస్సీతో పాటు వివిధ రకాల పండ్ల రసాలు, పానీయాలు, చల్లని మజ్జిగ తాగుతున్న దృశ్యాలు కనిపించడం సర్వసాధారణమైంది. ఎండకు అనుగుణంగా చల్లని చెరకు రసం బండ్లు వీధి వీధిలో కనిపిస్తున్నాయి. తాగడానికి జనం క్యూ కడుతున్నారు. పుచ్చకాయలు, కర్బూజాలకు డిమాండ్ పెరిగింది. సీజన్ కు అనుగుణంగా పుచ్చకాయలు, కర్బూజాల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. గతంలో కిలో రూ.30 ఉన్న ధర నేడు ఏకంగా రూ.70 లకు విక్రయిస్తున్నారు.



## ఎంజిఎన్ఆర్ ఇ జి ఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం మార్చి 25.మేజర్ న్యూస్ సూర్య: మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా మంజూరైన మడుగురి రంగయ్య ఇంటి నుండి చల్ల సమ్మయ్య కరకట్ట వరకు 10 లక్షల రూపాయలు మరియు డిగ్రీ కాలేజ్ ఇంటర్నల్ రోడ్ టూ ఐ.టి.డి.ఏ క్వార్టర్స్ వరకు 10 లక్షల రూపాయలు గల రెండు రోడ్ల పనులను ప్రారంభించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్, టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు వలస తిరుపతి,చెన్నేం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ ను విజయవంతం చేయాలి

### బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు



గణపురం మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: నేడు బుధవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై నిర్వహించ నున్న వర్క్ షాప్ ను విజయవం తం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిదర్ రెడ్డి హాజరుకానున్నట్లు నవీన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బెట్టింగ్ యాప్ లకు యువత మొగ్గు చూపకండి

### కన్నాయిగూడెం మండల ప్రజలకు యువకులకు స్థానిక ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ సూచన




కన్నాయిగూడెం, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య): కష్టం లేకుండా డబ్బులు సంపాదించవచ్చు అని బెట్టింగ్ యాప్ లకు మొగ్గు చూపి ప్రాణాలు పోగొట్టువద్దు బెట్టింగ్ యాప్ లా పట్ల జాగ్రత్తగా ఉండాలని కన్నాయిగూడెం మండల ప్రజలకు ఎస్సై ఇనిగాల వెంకటేష్ తెలియజేసారు,ఈ సందర్భంగా ఎస్సై ప్రజలను, ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఐపియల్ వేల విపరీతంగా ఒకరి చేతుల నుండి మరొకరి చేతిలోకి మరియు ఒకరి ఫోన్ నుండి ఇంకొకరి ఫోన్ లోకి విపరీతంగా డబ్బులు మారుతున్నాయి, ఎవరో ఒక్కరూ బెట్టింగ్ యాప్ లా ద్వారా డబ్బులు గెలుచుకున్నారని వెర్రితనంగా మీరు ఆ వలలో చిక్కుకోకండి, ఆన్లైన్ బెట్టింగ్స్ యాప్ లో యువత బెట్టింగ్ ఆడి ప్రాణాలు పోగొట్టుకోవడం మన కళ్ళముందే జరుగుతుంది రోజు చూస్తూనే ఉన్నాం అటువంటి సంఘటనలు మన మండల పరిధిలో జరగకుండా చూడవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది ముఖ్యంగా యువత తల్లితండ్రులపై ఎక్కువగా ఉంది అవసరాన్ని మించి పిల్లలకు డబ్బులు ఇవ్వకూడదు ఈ బెట్టింగ్ మహమ్మారి వలలో చిక్కుకొని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి కాబట్టి మండలంలోని యువత ఈ బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని కన్నాయిగూడెం ఎస్సై ఇనిగాల వెంకటేష్ తెలిపారు.

# పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించవద్దు

### పరిమితికి మించి తరలిస్తున్న వాహనాదారులకు కౌన్సిలింగ్. ఇచ్చి పెనాల్టీ వేయడం జరిగింది

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం. మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు ప్రయాణించవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి. హనుమాన్ నాగర్ ప్రాంతంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు. వ్యవసాయ కూలీలను ఆటో. మ్యాజిక్. ట్రాలీ లలో తరలిస్తూ ఉండడంతో వాహన డ్రైవర్లు .యజమానులు కూలీలకు ప్రయాణికులకు కౌన్సిలింగ్ నిర్వహించారువాహ నాలకు పెనాల్టీ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాదారులు పరిమితికి మించి కూలీలను ప్రయాణికులను తరలిస్తే ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు వ్యవసాయ కూలీలను అధికలోడుతో ఎక్కించడం ద్వారా జరిగే అనర్ధాలు ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని. డ్రైవర్లు మద్యం సేవించకూడదని. తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఆశావర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలి

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

కాటారం, మార్చి 25, మేజర్ సూర్య న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు నాయకులు, ఆశ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. మానవహారంగా ఏర్పడి ఆశ వర్కర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ హాయంలో తమ హక్కులను నెరవేర్చాలని ఉద్యమం చేస్తున్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు పలుకుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ హామీని మర్చిపోయారని తెలిపారు . రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించిన ఆశల ధర్నా కార్యక్రమం పై పోలీసులతో దాడులు నిర్వహించడాన్ని ఖండిస్తూ దానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహానికి మెమోరండం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ నాయకులు రమేష్ రవి, ఆశ వర్కర్ల నాయకురాలు రాజేశ్వరి, జయప్రద, పద్మ, లత, సమ్మక్క సరూప, రాణి, నాగమణి, శైలజ, వసంత తదితరులు పాల్గొన్నారు.



## బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

### పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, మార్చి 25 (మేజర్ న్యూస్ సూర్య): ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ హెచ్చరించారు. మంగళవారం పాపయ్యపల్లె గ్రామంలో ప్రజలతో మాట్లాడి బెట్టింగ్ వల్ల లోన్ యాప్ ల వల్ల జరిగే నష్టాలను వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని ఎస్సై తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆర్ఎంపీ డాక్టర్ ఆత్మహత్య



గీసుకొండ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య)ఆర్థిక ఇబ్బందులతో నెలవారీ కిస్తీలు రూ.25వేలు చెల్లించలేక ఆర్ఎంపి డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మనుగొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. మనుగొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ చాగంటి సారంగపాణి పలు బ్యాంకులలో,మహిళా సంఘంలో నెల నెల చెల్లించాల్సిన కిస్తీలు చెల్లించలేక మనోవేదనకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్డుకు టవల్ తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుడి భార్య సునిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

# రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ టౌన్, మార్చి 25 ,మేజర్ న్యూస్ సూర్య: రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నగర 43 వ డివిజన్ రంగశాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తూన్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘాల మేళాను ను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎంకు కు దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళా లో అందిస్తారని, దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని తెలిపారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ల సహకారం తో రాష్ట్ర స్థాయి మేళా ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని, పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని , నకిలీ విత్తనాల వల్ల మోసపోతున్నారని తెలిపారు. ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పది మంది తో సుమారు రాష్ట్ర వ్యాప్తం గా 10 వేల గ్రూపు లను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పంటలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతు లకు అందించాలని రాష్ట్రం లో దేశం లో ఆయిల్ పామ్





పంట సాగు తక్కువ విస్తీర్ణం లో సాగు అవుతుందని ఆయిల్ సాగును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.375 కోట్లను కేటాయించిందని చెప్పారు .ఈ పంట సాగు చేయడానికి నీటి వినియోగం ఎక్కువ అనే అపోహను రైతులు వీడనాడాలని అన్నారు. వరి పంటకు వాడే నీటి లో మూడవ వంతు నీటి ద్వారా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చునని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్ పీ ఓ ల పాత్ర కీలకమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేళలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్, అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.చిన్న, సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తులను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా యంత్రాంగం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసి, జిల్లాలో పెద్దఎత్తున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్



యూనిట్లు ఏర్పాటు ను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని పేర్కొన్నారు.మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 40 ఎఫ్ పి ఓ లు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తూన్నారని. దాదాపుగా 1000 మంది రైతులు ఈ మేళాను సందర్శించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ, వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు, అందం, ఆరోగ్య సంరక్షణ తదితర సహజ సిద్ధమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు, రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి, ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి మరియు ఆదాయమును పెంపొందించుటకు కొత్త లు ఎఫ్ పీ వో లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్ పీ వో ల నిర్వహణ, ఉత్పత్తి ప్రాసెసింగ్, విలువ, మార్కెట్ లింకేజీలు , సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని అన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు, ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్సింగ్ ,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ ,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, రెడ్ పి సి ఓ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల ఆధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి రైస్ మిల్ సీజ్



నెల్లికుదురు, మార్చ్ 25.,( సూర్య): మంగళవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు, లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు, జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు, రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌ను ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

### పార్లమెంట్ లో గల మెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: ఎంతో గొప్ప చారిత్రక వారసత్వ ప్రదేశాలకు నిలయంగా ఉన్న వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట, కాకతీయ కళాతోరణం వంటి పర్యాటక ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం పార్లమెంటులో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ను ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల వరంగల్ ప్రాంతవాసులకు ఉపాధి , ఆదాయం లభిస్తుందన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో వరంగల్ నగరం పర్యాటకంగా ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ పర్యాటక రంగానికి సమగ్ర అభివృద్ధికి చర్యలు ప్రారంభించవలసిందిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని అభ్యర్థించారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ

### ఇద్దరు మహిళలు దుర్మరణం



టేకుమట్ల మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని రామకృష్ణాపూర్ (టి) శివార్లో అతివేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ (టి) గ్రామానికి చెందిన మోకిడి పూలమ్మ (45) మోకిడి సంధ్య(30) అనే మహిళలు వరి పొలంలో కల్తులు చేరుతున్న క్రమంలో చిట్యాల నుంచి టేకుమట్ల వైపు పత్తి గింజల లోడుతో వస్తున్న లారీ టీఎస్ 05 యు బి 7 999 అనే నెంబర్ గల లారీ అతివేగంగా వస్తు పొలంలో పనిచేస్తున్న కూలీల పైకి దూసుకెళ్లిందని, పత్తి బస్తాల లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి పొలంలో పడటంతో పొలంలో పనిచేస్తున్న మహిళలపై పత్తి బస్తాలు పడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు.



కాగా ఇద్దరు మహిళలు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో రామకృష్ణాపూర్( టి ) గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

వరంగల్, మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య: సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు ఆడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వరక్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్,ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఆత్మకూరు, మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య : పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తొలిసారి అత్మకూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను ఇన్స్పెక్టర్ సంతోష్ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీగా పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ భూపాలపట్నం ప్రధాన రోడ్డు మార్గం ఉండడం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తూ చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి సతీష్బాబు పాల్గొన్నారు.

### కంఠాత్మకూర్లో పోలీస్ చెక్‌పోస్టును సందర్శించిన సిపి...

కంఠాత్మకూర్ పోలీస్ చెక్ పోస్టును సిపి సందర్శించారు. అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్కుమార్తో కల్సి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తారు. అనుమతులు ఉన్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనిఖీలు నిర్వహిస్తారని చెక్పోస్ట్ సిబ్బంది ని పోలీస్ కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం చెక్పోస్టు సిబ్బంది తనిఖీ తీరును సిపి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 25 మేజర్ న్యూస్: వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు,సాగు నీరు, ఉపాది హామీ పథకం



అమలు,ఎల్ ఆర్ ఎస్,ఇంటి పన్నులు వసూలు ,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏ పీఓ లు,మిషన్ భగీరథ ఏ.ఈ లు,డి.ఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయితీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలని మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్యలపై నివేదికలు అందించాలని తెలిపారు.గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలి అని గ్రామాల్లో బోర్లు,చేతి పంపులు పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు.సాగు నీరు సమస్య తలెత్తకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కాలువలు ,చెరువులు నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5 రోజుల్లో డబ్బు చెల్లించాలని ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు.31 మార్చి కల్లా అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని మంజూరైన ఇల్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాల్లో లబ్దిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్



చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కలరినాచాల్ని ఆదేశించారు.ఏప్రిల్ 1 నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు. గ్రామ సభ ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, మిషన్ భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవార్లను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి

తాడ్వాయి మార్చి25మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అన్వేష్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క – సారలమ్మ అమ్మ వార్లకు పసుపు కుంకుమ(బంగారం ) బెల్లం,చీరెను బహూకరించి ప్రత్యేక మొక్క లు చెల్లించారు.అనంతరం వారికి శాలువాతో సత్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, గోవిందరావు పేట మండల అధ్యక్షులు పాలడగు వెంకటకృష్ణ,సహకర సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కోటి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూశబోయిన రవి కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్,మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రి నాగేంద్ర



బాబు,మండల కో – ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ

### 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 25 ,మేజర్ న్యూస్ సూర్య: జనగామ పురపాలిక పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని తెలిపారు.ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. అలాగే స్థానిక మూడో వార్డులో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్ ను సందర్శించి, పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోటెత్తిన భక్తజనం.. ఆదాయం ఘనం

### కోటంచ జాతర హుండీల ఆదాయం రూ.23 లక్షలు

### 34 గ్రాముల బంగారం,1 కిలో 500 గ్రాముల వెండి

రేగొండ,మార్చి 25,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి జాతరకు ఈ యేడు భారీగా భక్త జనులు పోటెత్తగా స్వామి వారి హుండీల ఆదాయం కూడా గణీయంగా పెరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, చైర్మన్ భిక్షపతి తెలిపారు. మంగళవారం ఆలయ అవరణలో జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు ప్రక్రియను పరకాల డివిజన్ దేవాదాయ శాఖ అధికారి నందం కవిత పర్యవేక్షణలో ఆలయ ఈవో మహేష్, చైర్మన్ భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఏడాది జనవరి నుండి బ్రహ్మోత్సవాల వరకు స్వామి వారికి కానుకల రూపంలో హుండీ ఆదాయం





రూ.23,83,940 లు రాగా 34 గ్రాముల బంగారం, ఒక కిలో 500 గ్రాముల వెండి సమకూరింది. గతేడాదితో పోల్చితే ఈ మూడు నెలల ఆదాయం అధికమని ఆలయ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాలు విజయం సాధించడానికి సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి, అర్చకులకు, జాతర డైరెక్టర్లకు, కోటంచ గ్రామస్తులకు, వైద్య అధికారులకు, పోలీస్ అధికారులకు,పారిశుద్ధ్య సిబ్బందికి ఆలయ ఈఓ మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి ధన్యవాదాలు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తలు ఎం.శ్రీధర్, ఎం.ఓంకార్, ఎ.రమేష్, ఎం.వేణు, ఎస్.సుదర్శన్, కే.జోగేందర్, ఇల్లి కళావతి రవి, బండి మల్లయ్య, కె.సాంబయ్య, ఎం.ఐలయ్య, ఎ.సంపత్, గ్రామ పెద్దలు పబ్బ శ్రీనివాస్, సంపత్ రావు, పి.ఓదెలు, కొడవటంచ భజన మండలి బృందం, నిమ్మల రాజు భజన మండలి బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ కౌంటర్‌లో సుధీర్ అలియాస్ అంకేశ్వరం సారయ్య మృతి

### కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తింపు!

### ఏరి యా కమిటీ సభ్యులుగా పని చేస్తున్న సారయ్య పై 25 లక్షల రివార్డ్

కాజిపేట, మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య: ఛత్తీస్ గడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్



జరిగింది. బీజా పూర్ – దంతేవాడ జిల్లాల సరిహద్దులో పోలీ సుల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మరి కొంత మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. సంఘటన స్థలం నుండి మావోయిస్టు మృత దేహాలు, భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఎన్ కౌంటర్ లో కాజిపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు అంకేశ్వరం సారయ్య అలియాస్ మురళీ మృతి చెందారు.. ఏరియా కమిటీ మెంబర్ గా పని చేస్తున్న సారయ్య పై 25 లక్షల రివార్డ్ ఉంది.

# తొర్రూరు పరిధిలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

తొర్రూర్ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు ప్రాంతంలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండలంలోని వెలికట్టే గ్రామపంచాయతీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన (ఎల్ఆర్ఎస్) పథకం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సూచించారు, మిగిలిపోయిన లబ్ధిదారులకు మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ కాపీలను అందజేయాలన్నారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్ జూనియర్





కాలేజ్ వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, సూచించారు., పదవ తరగతి పరీక్షల హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు.మిగిలిపోయిన పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేయాలని అన్నారు, ఆస్తి పన్ను నల్ల పన్నులు 100% వసూలు చేసి గ్రామపంచాయతీ, మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ , సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి బస్టాండ్ సమస్యపై మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల తెలంగాణ శాసనసభ సమావేశాల్లో పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యపై పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి ప్రస్తావించారు. ఆ ప్రాంత ప్రజలు గణనీయంగా ప్రయాణించే పాలకుర్తి బస్టాండ్ తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధి అవసరం ఉందని అసెంబ్లీలో సమర్థంగా మాట్లాడారు. మంగళవారంఈ అంశంపై దృష్టి పెట్టి, హైదరాబాద్లోని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో బస్టాండ్ అభివృద్ధి అంశాన్ని మంత్రికి వివరించగా, మంత్రి సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, తదితరులు, ఉన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా అద నపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పిసి అండ్ పి ఎన్ డి టి అథారిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్ట నియమాలను పాటించాలని తెలిపారు. సక్రమంగా రికార్డులు నిర్వహించాలని, ప్రతి హాస్పటల్లో పిసి అండ్ పి ఎన్ డి టి చట్టానికి సంబంధించిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని పేర్కొన్నారు. వైద్యాధికారులు రిజిస్టర్ అయిన కేంద్రాలనే కాక రిజిస్టర్ గాని ఆసుపత్రులను కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు పబ్లిక్ స్థలాల్లో గోడపత్రికలను ప్రదర్శించాలని, ప్రజలలో అవగాహన కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశాలు, ఎస్ హెచ్ జి గ్రూపులను కూడా భాగస్వాములు చేయాలన్నారు. వీరు గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించడమే గాక గర్భిణీ స్త్రీలపై దృష్టి సారించాల



న్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డిఓ మీనా శ్రీను, డిడబ్ల్యుఓ జయంతి , కమిటీ సభ్యులు ఈవి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



## భరోసా షీ టీం కేంద్రాలను సందర్శించిన క్రైమ్స్ డిసిపి

హనుమకొండ సూర్యప్రతినిధి: వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపి గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ మంగళవారం రంగంపేటలోని భరోసా మరియు షీ టీం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సువర్ణ, సుజాతలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలు, యువతలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను ఇన్స్పెక్టర్ సువర్ణ డిసిపికి వివరించారు. అలాగే షీ టీం పనితీరు తో పాటు మహిళల భద్రత కోసం తీసుకున్న చర్యలు అలాగే చర్యలపై ప్రజలకు అవగాహన కోసం చేపడుతున్న కార్యక్రమాలపై ఇన్స్ స్పెక్టర్ సుజాత డిసిపికి వివరించారు

## నవోదయ కు ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి వర్షిత్ ఎంపిక



గణపురం రూరల్ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఫ్రోబెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి ఈ .వర్షిత్నవోదయ సీటు సాధించి నట్లు పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు హాజరై , ఇటీవల వెలువడిన ఫలితాల్లో మామునూరు నవోదయ కు సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన వర్షిత్ కు కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బుశంకర్ గౌడ్, జగన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, నవోదయ కు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

# పలుగు పార పట్టిన కలెక్టర్

## ఉపాధి హామీ పనుల పరిశీలన



రఘునాథ పల్లి ,మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య:ఆయన ఓ జిల్లా పాలనా. దికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. కలెక్టర్ అక్కడ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు.ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు, వారి పని వేళలు ఎప్పటి వరకు, రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు వంటి వివరాలపై ఆరా తీశారు.ఈ మేరకు అధికారులు స్పందిస్తూ 143 మంది కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని తెలిపారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్≠ అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్ ను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్ ,మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పట్టణంలోని రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలో గల సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహాజరైనసూపర్వైజర్ నాగమణి ను, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణి లో ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సి. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లక్ష్య సాధనకు ఏకాగ్రత పట్టుదలతో కృషి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య: లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణ తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని తెలిపారు. ఇంటిని, చదువు ను బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్ధమై ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెళ్లినప్పుడు బ్యాచ్లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని కలెక్టర్ తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ వెంట డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్



స్టేషన్ ఘనపూర్, మార్చి 25,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్మికుల పెండిం గులో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళ వారం ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపా లిటీ కార్మికులకు అసలే చాలి చాలని జీతాలతో వారి కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంటుందని అందులో నాలుగు నెలల జీతాలు రాక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే వారి జీతాలు చెల్లించకపోతే బీఆర్ఎస్ తరపున ఆందోళనలు చేపడతామని అవసరమైతే ఎమ్మెల్యేను, ఎంపీ లను అడ్డుకుంటామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఎడ్ల బండిని వెనుక నుండి ఢీ కొట్టిన ఆటో



వెంకటాపురం నూగూరు మార్చి 25 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో పాత్రాపురం గ్రామ శివారులో మంగళవారం 15 మంది వ్యవసాయ కూలీలతో వస్తున్న ఆటో బోల్తా పడింది. ఎడ్ల బండిని వెనుక నుండి ఢీ కొట్టిన ఆటో బోల్తా పడింది. 15 మంది మిర్చి కూలీలకు గాయాలు, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరంతా చొక్కాల గ్రామానికి చెందిన కూలీలుగా గుర్తించారు. గాయపడిన కూలీలను108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## అమెరికా పర్యటనకు వెళుతున్న పెగళ్ళపాటి దంపతులకు ఆత్మీయ వీడ్కోలు



గీసుగొండ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి గీసుకొండ గ్రామ శ్రీమంతుడుగా గుర్తింపు పొందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ-గీతమ్మ దంపతులు, అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా గీసుకొండ గ్రామానికి చెందిన పలువురు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ తాజా మాజీ సర్పంచ్ దౌడు బాబు, గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి,ముల్క సత్యనారాయణ,కత్తి వెంకటేశ్వర్లు, పసుల రాజేందర్,సంపత్,కురిమిళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ రవీంద్ర నాయక్



గీసుగొండ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య)రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు.మంగళవారం గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యంతో పాటు వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని వైద్యులు, వైద్య సిబ్బందికి సూచించారు.వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని,ఆస్పత్రికి వచ్చే రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ శౌర్య శరణ్య, డాక్టర్ అరుణ్ కుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 26 పశువులు పట్టివేత

### - ఐదుగురిపై కేసు నమోదు
### - రెండు వాహనాలు స్వాధీనం



ములుగు రూరల్, మార్చ్ 25( మేజర్ న్యూస్ సూర్య) : అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని 26 ఆవులు, ఎడ్లను గోశాలకు తరలించినట్లు సీహెచ్.వెంకటేవ్వర్ రావు తెలిపారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పక్కా సమాచారంతో ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా టీఎస్ 25 టీ 0759, టీఎస్ 25 టీ 9402 నెంబర్లుగల గూడ్స్ వాహనాల్లో 19ఆవులు, 7 ఎద్దులను బంధించి ఉన్నాయన్నారు. వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకొని పశువైద్యులచే వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం అక్రమంగా పశువులు తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని, పశువులను గోశాలకు తరలించినట్లు ఎస్సై వివరించారు. పశువులను అక్రమంగా రవాణా చేపడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు.





# వాటర్ షెడ్ జీవనోపాదులు పరిశీలించిన అడిషనల్ డీఆర్డీఓ



మల్హార్, మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో వాటర్ షెడ్ జీవనోపాదులను, వాటర్ షెడ్ రథయాత్ర పనులను మంగళవారం అడిషనల్ డిఆర్డిఓ గోవింద్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాటర్షెడ్ పనులను పరిశీలించారు. అలాగే మహిళా సాధికారత కోసం మహిళా సంఘాలకు ఇచ్చిన జీవనోపాదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సిసి ఇందారపు రవికుమార్, టిపి శేఖర్, ఎఫ్ఏ సంతోష్, విఓఏలు మహేష్, రజిత పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉండాలి

### మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య): కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన గ్రామ గ్రామాన వెలసిన దుర్గమ్మ తల్లి యొక్క ఆశీస్సులతో గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉండాలని ఆ దుర్గమ్మ తల్లిని వేడుకున్నట్లు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తెలిపారు మంగళవారం మండలంలోని తేట్టకుంట తండాలో గ్రామస్తులు నిర్వహిస్తున్న దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో తండా వాసులతో కలిసి బిల్లా పాల్గొని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. గ్రామాలలో గుడులు బడులు ఉండడం వలన ఆ గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని గ్రామస్తులందరూ శాంతి వాతావరణంలో కలిసిమెలిసి ఉంటారు అన్నారు గ్రామాలలో పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామాలన్నీ సత్యశ్యామలంగా ఉండాలని ఆ దుర్గమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు గ్రామస్తులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.తండాలో ఏ సమస్యలు ఉన్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను అన్నారు.ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్,బాలాజీ నరసింహ రాజా తదితరులు పాల్గొన్నారు.

# యువతలో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్




ఏటూరునాగారం. మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని తెలంగాణ గిరిజన గురుకులాల ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు.యువ ఉత్సవ్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములతో






సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. , యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. శ్రీనివాస్ రెడ్డి డి సి ఓ గారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. విజేతలకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ శ్రీధర్ ,సిడిపిఓ ప్రేమలత, కళాశాల ప్రిన్సిపల్ రేణుక, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ యూత్ క్లబ్ అధ్యక్షులు మరియు పాల్గొన్నారు.









## అరకోటికి చేరువలో కొమ్మాల జాతర ఆదాయం



**గత ఏడాది కంటే రూ.21లక్షలు పెరిగిన జాతర ఆదాయం**

**ఈవో - ఏ.నాగేశ్వరరావు**

గీసుగొండ మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య)గత 10రోజులుగా వైభవంగా జరిగిన కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర ఆదాయం రూ.49,11,096 వచ్చిందని,గత సంవత్సరం కంటే ఆదాయం రూ.21లక్షల 65వేల 708 పెరిగినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.మంగళవారం హుండీలను దేవాదాయశాఖ సహాయ కమిషన్ డి.అనిల్ పర్యవేక్షణలో లెక్కింపు చేసినట్లు ఈఓ పేర్కొన్నారు.ఈ సందర్భంగా 2025 మార్చి1 నుండి మార్చి 25 వరకు వచ్చిన (25రోజుల)జాతర ఆదాయ వివరాలు వెల్లడించారు.కొబ్బరికాయల ద్వారా రూ. 5లక్షలు 70వేలు,కొబ్బరి ముక్కల ద్వారా రూ.1లక్ష 30వేలు,లడ్డు పులిహోర ప్రసాదం రూ.6లక్షల51వేలు,కేశఖండన ద్వారా రూ 25వేలు,వివిధ రకాల టికెట్స్ ద్వారా రూ.14 లక్షల 86వేల 481,హుండీ లెక్కింపు ద్వారా రూ.20 లక్షల 48వేల 615 రాగ మొత్తం 49 లక్షల11వేల 096 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ట్రస్టీ చైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, అర్చకులు రామాచార్యులు, విష్ణు,ఫణీంద్ర,ఆలయ కమిటి సభ్యులు కడారి రాజు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత పై అవగాహన



మల్హార్, మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని జడ్పీహెచ్ఎస్, మల్లారం అంగన్వాడి సెంటర్లో బాలల హక్కుల పై, మహిళా చట్టాలపై ఐసిడిఎస్, సఖి కేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాలు సుకన్య సమృద్ధి యోజన , బేటి బచావో బేటి పడావో, మిషన్ వాత్సల్య, చైల్ హెల్ప్ లైన్, బాల్యవివాహాల నిర్మూలన వంటి పలు చట్టాలను వివరిస్తూ, మహిళలు సాధికారతను సాధించుటకు సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. ఈ సందర్భంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా ,చిన్నపిల్లల సమస్యల పరిష్కారం కోసం 1098, వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం 14567, మహిళా సమస్యల పరిష్కారం కోసం 181 టోల్ ఫ్రీ నెంబర్లకు, సైబర్ క్రైమ్ సమస్యలు వస్తే 1930 ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, మహిళా సాధికారత ఇన్చార్జి మిషన్ కోఆర్డినేటర్ అనూష, జెండర్ స్పెషలిస్ట్ మమత, సఖి సరిత,అంగన్వాడి టీచర్స్ , కిశోర బాలికలు మరియు గర్భిణీలు, బాలింతలు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు 50 శాతం రాయితీ తో పనిముట్లు

### భూమి కలిగిన మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి శ్రీజ



మల్హర్,మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్ర పరిది లోని మహిళా రైతులకు వ్యవసాయ యంత్రి కరణ పథకంలో భాగంగా మ హిళా రైతులకు యాభై శాతం రాయితీ మొత్తం 14 రకాల పనిముట్లు కేటా యించారు. అవి రోటవేటర్స్ 2,కల్టీవే టర్ /కేజీవీల్స్ /డిస్క్ హార్రో 2,బ్యాటరి స్ప్రేయర్స్ 5,పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ 4,బ్రష్ కట్టర్ 1మొదలైన వ్యవసాయ పనిముట్లు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా రైతులు పట్టాపాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్ కు సంబందించిన వస్తువులు అయితే ట్రాక్టర్ ఆర్సి, పాస్పోర్ట్ సైజు ఫొటో సంబంధిత పత్రాలతో కొయ్యూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి బీరువా బహుకరణ



పర్వతగిరి ( మార్చ్ 25) సూర్య న్యూస్: పర్వతగిరి: పర్వతగిరి మండలంలో ని భూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మండల విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి కి బీరువా ను బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బీరువాను బహుకరించినందుకు అభినందనలు తెలిపారు. మడత శ్రీనివాస్ మంచి అంకిత భావం గల ఉపాద్యాయుడు అని మరియు సామాజిక స్పృహ, సేవ దృక్పథం ఉన్న వ్యక్తి అని అన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తిత్వం గల ఉపాద్యాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ సిబ్బంది కూడా ప్రధానోపాధ్యాయుడు మడత శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ గారు, చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న గారు , ఎమ్మార్సి సిబ్బంది శిల్ప జయరాజ్ సీ ఆర్ పి లు ప్రవీణ్ , శ్రీనివాస్ భూర్గుమల్ల పాఠశాల ఉపాద్యాయులు సంతోష్ పాల్గొన్నారు.

# చోరీ కేసుల్లో ముగ్గురి అరెస్ట్




### - సీసీ కెమెరాల సాయంతో పట్టుకున్న పోలీసులు

### - వివరాలు వెల్లడించిన ఎస్ఐ

ములుగు రూరల్ , మార్చ్ 25 (మేజర్ న్యూస్ సూర్య): రెండు వేరువేరు దొంగతనాల్లో ముగ్గురిని సీసీ కెమెరాల సహాయంతో ఆచూకీ తెలుసుకొని అరెస్టు చేసినట్లు ఎస్హెచ్వో సీహెచ్.వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈమేరకు మంగళవారం ములుగు పోలీస్ స్టేషన్ లో నిందితులను అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. ములుగు సమీపంలోని గట్టమ్మతల్లి ఆలయంలో ఈనెల 15న అర్ధరాత్రి దొంగతనం జరిగిందని, రూ.52వేల విలువగల రెండు వెండి దీపాంతలు, ఇతర ఇత్తడి వస్తువులు చోరీ జరిగినట్లు ఆలయ ప్రధాన పూజారి కొత్త సదయ్య ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో సూర్యాపేట జిల్లాకు చెందిన ముంజాల విష్ణు, కోడి నాగమణిలు మేడారం తల్లులను దర్శించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో ఆలయం వద్ద ఆగి వస్తువులను దొంగిలించినట్లు తేలింది. దీంతో ఈనెల 24న వారిని అదుపులోకి తీసుకొని దొంగిలించిన వస్తువులను రికవరీ చేశారు. అదేవిధంగా మల్లంపల్లిలోని మహంకాళి వైన్స్లో ఈనెల 21న రాత్రి షాపు తాళాలు పగులగొట్టి రూ.24వేల నగదు చోరీ జరిగినట్లు యజమాని ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన చింతకింది సతీష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ రెండు కేసుల్లో సీసీ కెమెరాల ద్వారానే విచారణ చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు. వారిని రిమాండ్ కు తరలించామన్నారు. కాగా, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ప్రజలు, వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి ని సస్పెండ్ చేయాలి

### గణపసముద్రం సరస్సుమత్స్య సొసైటీ అధ్యక్షుడు మల్లవేని రాజు డిమాండ్

### అవినీతిపై ఎమ్మెల్యే గండ్ర అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల హర్షం

గణపురం రూరల్ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: చేప పిల్లల విత్తనాలు వేయకుండానే వేసినట్లు దొంగ బిల్లులు సృష్టించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని గణప సముద్రం సరస్సు మత్స్య సొసైటీ అధ్యక్షులు మల్లెవేని రవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గణప సముద్రం చెరువుకు ప్రభుత్వం తరపున 8 లక్షల 30 వేల చాప పిల్లలు మంజూరయ్యాని అన్నారు. ఈ క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సంబంధిత కాంట్రాక్టర్ తో మిలాఖత్ అయి కేవలం లక్ష 30 వేల చేపలు మాత్రమే చెరువులో పోయడం జరిగిందని అన్నారు. మిగతా చేప పిల్లలు పోయకుండానే బిల్లులు సృష్టించి అవినీతికి పాల్పడ్డట్లు తెలిపారు. ఈ విషయంగా జిల్లా అధికారి అవినాష్ ను చెరువులోకి చేప పిల్లలను పోయాలని పలుమార్లు జిల్లా మత్స్యశాఖ అధికారిని అడిగిన స్పందించకుండా తెల్ల కాగితాలపై సంతకాలు చేపిస్తూ పాలకవర్గాన్నే బెదిరింపులకు గురి చేశాడన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. దృష్టికి ఆధారాలతో తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చేప పిల్లల పంపిణీ పై వివరాలను ఇవ్వాలని అడిగిన ఇవ్వకుండా దాటవేయడం జరిగిందన్నారు. దీంతో తాము హైదరాబాద్ లోని



మత్స్యశాఖ కార్యాలయం నుండి అవినీతి అక్రమాలు జరిగిన వివరాలన్నింటిని ఆధారాలతో సేకరించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. మత్స్య శాఖ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన జిల్లా అధికారి అవినాష్ ను వెంటనే సస్పెండ్ చేసి, అక్రమాలకు పాల్పడిన చేప పిల్లలకు డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు.కు కృతజ్ఞతలు తెలిపారు.అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు గణప సముద్రం సరస్సు మచ్చ సొసైటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలభద్రయ్య. మల్లవేని సారంగం. కోల నర్సయ్య. మల్లవేని రవి. తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కి యోజన సబ్ కి వికాస్ పథకంలో ప్రణాళికలు సిద్ధం చేయాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 25 మేజర్ న్యూస్: జిల్లాలో సమగ్ర ప్రణాళికా అమలుకు సంబంధించి 'సబ్ కి యోజన సబ్ కి వికాస్' కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సబ్ కి యోజన - సబ్ కి వికాస్' కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపకల్పనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధి కారులకు ప్రణాళికలు రూపకల్పనపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా, మండల స్థాయిలో ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకమైందని, ఇందులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఆయా ప్రణాళికలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఉంచుకుని రూపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం



ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు , ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుంచి కాపాడేందుకె ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు

## వైద్యాధికారి చిరంజీవి

తాడ్వాయి మర్చి 25మేజర్ న్యూస్ సూర్య: వడదెబ్బకు గురికాకుండ ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని వైద్యాధికారి చిరంజీవి అన్నారు.సిబ్బందితొ కలసి మండల కేంద్రంలొ పర్యటించి .బస్టాండు ప్రదాన రోడ్డు వెంబడి పనులకు వేల్లేకూలీలు, బస్టాండులొ ప్రయణికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకేట్లను పంపిణి చేశారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సిబ్బంది, ఆశావర్కర్లు మూడుటీమ్ లు వెల్లారు. పలు సూచనలు పాటించాలని ఎండకు వెల్లెవాల్లు ఓ ఆర్ ఎస్ తాగిన తర్వాత నీడకు కొద్దిసమయం ఉండాలని వైద్యులు, సిబ్బంది సూచనలు పాటించాలన్నారు.ఏదైన సమస్య వస్తె సమీపంలోని ఆరోగ్యకేంద్రం, ఆశావర్కర్ల ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# వివోఏలను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

రాయపర్తి, మార్చి 25( మేజర్ న్యూస్ సూర్య): వివోఏ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో పై అధికారుల ఆదేశానుసారం మంగళవారం మండల వివో ఏ ల సంఘం సభ్యులను ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో మండల వివోఏ ల సంఘం అధ్యక్షుడు పెదగొని వెంకన్న, ఉపాధ్యక్షురాలు బొమ్మల రమాదేవి, కరుణశ్రీ, స్వప్న, నవల, పుష్ప, బమ్మెర మంగమ్మ,హసీనా, యాకయ్య తదితరులు ఉన్నారు.




# చరవాణులు బాధితులకు అందజేత



రేగొండ,మార్చి 25,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలో వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న చరవాణులను మంగళవారం తిరిగి బాధితులకు పోలీసులు అందజేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలో గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన సమ్మయ్య, ప్రసాద్ లు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం పరకాలకు వెళ్తుండగా మార్గమధ్యంలో చరవాణులు పోగొట్టుకున్నారు. ఈ విషయమై భాదితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాధు చేయగా ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వాటిని గుర్తించారు. మంగళవారం ఎస్ఐ సందీప్ కుమార్ ఆదేశాల మేరకు గుర్తించిన చరవాణులను తిరిగి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో ఎవరైనా తమ చరవాణులు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

# విద్యుత్ షాక్ తో హెల్పర్ కు తీవ్ర గాయాలు



ములుగు రూరల్ , మార్చ్25 (మేజర్ న్యూస్ సూర్య) : ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా హెల్పర్ కు షాక్ కొట్టి తీవ్ర గాయాలైన సంఘటన ములుగు మండలం కొడిశెల కుంట సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రు తండాకు చెందిన బానోతు యాకూబ్ నాయక్ ప్రైవేటు హెల్పర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం సబ్స్టేషన్ పరిధిలోని ఓ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమ్మతు పనులు చేయాల్సి ఉండగా ఆన్ఆఫ్ స్విచ్ బంద్ చేసి పని ప్రారంభించారు. ఈ క్రమంలో 11కేవీ విద్యుత్ వైరు తగిలి షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. యాకూబ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ ప్రాంతంలో సీనియర్ హెల్పర్ గా విద్యుత్ పనులు చేస్తున్న యాకూబ్ ఎల్సీ తీసుకోకుండానే పని ప్రారంభించినట్లుగా చర్చ జరుగుతోంది. ఈ సంఘటనపై విద్యుత్ అధికారులు విచారణ చేపట్టారు.

### నేడే రేషన్ కార్డుల పరిశీలన...



ఆత్మకూరు , మార్చి 25, మేజర్ న్యూస్( సూర్య).. ప్రజాపాలనలో భాగంగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల యొక్క రేషన్ కార్డు కు కావలసిన అర్హతలను నేటి నుండి ప్రతి గ్రామపంచాయతీలో కార్యదర్శులు రేషన్ కార్డు లబ్ధిదారుల అర్హతలను పరిశీలించుటకు స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నుండి కార్డుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ ఇన్స్పెక్టరు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధే ధ్యేయం ప్రభుత్వం కృషి చేస్తుంది - ఒంటికొమ్మ యుగేందర్ రెడ్డి



మరిపెడ,మార్చి 25,మేజర్ న్యూస్(సూర్య):గ్రామాల అభివృద్ధే ధ్యేయం ప్రభుత్వం కృషి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్మ యుగంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 15 లక్షల రూపాయలతో మంజూరైన రోడ్డు పనులను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అజయ్,పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి,పిఎసిఎస్ డైరెక్టర్ జినక ఏక స్వామి,మాజీ ఎంపీటీసీ భానోత్ బుజ్జి, గ్రామస్తులు దుస్స మార్ కొండయ్య,జినక వీరయ్య, బిక్షం,జిన్నా లచ్చయ్య, అలవాల శ్రీనివాస్,షరీఫ్, బాలు నాయక్,బోడ రవి, సోమ్లు నాయక్,బోయిని వెంకన్న,శ్రీనివాసు,జినక పరశురాములు,జినక శ్రీనివాసు,జినక ఉపేందర్,రాజా తదితరులు ఉన్నారు

### పూర్తిస్థాయిలో రైతు భరోసా రైతు ఖాతాలో జమ చేయని ప్రభుత్వం- నల్లు సుధాకర్ రెడ్డి



మరిపెడ,మార్చి 25,మేజర్ న్యూస్(సూర్య):రబీ సీజన్ పూర్తవుతున్నప్పటికీ రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయకపోవడం ప్రభుత్వ లోప భూయిష్ట విధానాలకు నిదర్శనం అనే సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు.మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సిపిఐ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానాలను వెలువరించకుండా అగమ్య గోచరమైన విధానాలతో మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతుందని రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు, ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టమైనటువంటి విధానాన్ని వెలువరించకపోవడం,రెండు లక్షల రుణమాఫీ పై మంత్రులు ఒక్కొక్కసారి ఒక్కొక్క మాటతో రైతులను అయోమయంలో పడేయడం, మిరప రైతులు ధర లేక విలవిలలాడుతున్న పట్టించుకున్నటువంటి నాథుడే లేకపోవడం తో వ్యవసాయ రంగం పట్ల ఈ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేకపోవడానికి నిదర్శనం అని అన్నారు.మాటలతో ప్రభుత్వ పాలన చేయాలని చూడడం కాకుండా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడానికి ప్రణాళిక బద్ధమైన విధానాలను అవలంబించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,అబ్దుల్ రషీద్,పోలేపాక వెంకన్న, మల్లెపాక యాకన్న పాల్గొన్నారు

# న్యాయవాదులకు లైసెన్స్ గన్ లు ఇవ్వాలి

**-న్యాయవాదిని హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలి**

**-న్యాయవాదిని చంపితే న్యాయాన్ని చంపినట్లే!**

**-హత్యను పౌరులు,పౌర సంఘాలు ఖండించాలి!**

**-ప్రముఖ న్యాయవాది,ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్!**



: ఆత్మకూర్, మార్చి 25, మేజర్ న్యూస్( సూర్య):రాష్ట్రంలో రోజురోజుకు న్యాయాన్ని రక్షించే న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడానికి న్యాయవాదులకు లైసెన్సుడు గనులను ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని చంపాపేటలో తనతో అక్రమ సంబంధాన్ని పెట్టుకున్న తన ప్రియురాలిని పిలిపించాలని నిందితుడు దస్తగిరి ఎలాంటి తప్పు చేయని న్యాయవాది ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా చంపడాన్ని యావత్ సభ్య సమాజానికే సిగ్గుచేటన్నారు.న్యాయవాదిని చంపితే న్యాయాన్ని చంపినట్లేనని, వెంటనే నిందితుడిని ఉరితీయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు.ఈ సంఘటనను పౌరులు,పౌర సమాజం వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో (డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జినుక అశోక్, మండల నాయకులు గిన్నారపు భాస్కర్,మిర్యాల కుమారస్వామి,నాయకులు మాదాసి రాజు, జన్ను నరసయ్య, జన్ను శ్రీకాంత్,మాదాసి నవీన్, మైదం ప్రశాంత్,బిర్రు లక్ష్మణ్, మాదాసి కౌశిక్, మాదాసి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభచాటిన మాటేటి శ్రీతేజ్





**-అమెరికాలో అవార్డు**

**-గెలుచుకున్న తెలుగుతేజం**

**-దేశవ్యాప్తంగాఅభినందనలు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాటేటి శ్రీతేజ్ అమెరికా దేశంలో జరిగిన మిస్సిస్సిప్పి 89వ వార్షిక సమావేశంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఉత్తమ ఓరల్ ప్రెజెంటేషన్ విభాగంలో అవార్డును, నగదు బహుమతిని సాదించి మన రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పాడు. సోలనేషియస్ క్రాప్స్ ఇన్ఫెక్టింగ్ ఫైటో ప్లాస్మాస్, సీడ్ ట్రాన్స్ మిషన్ ఎపిడెమియోలాజికల్ ఇన్ సైట్స్ అనే అంశాన్ని ప్రదర్శించి, ప్రసంగించారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడమే అరుదైన అవకాశం కాగా అలాంటి విశ్వవేదికపై మన తెలంగాణతేజం తళుక్కున మెరవడం, అవార్డును సహితం స్వంతం చేసుకోవడంతో వివిధ రంగాల ప్రముఖుల నుండి, అనేక వర్గాల ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**మాటేటి వారి మూలాలు మహబూబాబాద్ జిల్లాలోనే...**

మొదటి నుంచి చదువుకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే మాటేటి వారి కుటుంబం మూలాలు మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడురు మండలకేంద్రంలోనే ఉన్నాయి. చిన్నగూడురుకు చెందిన పద్మశాలి కులానికి చెందిన వీరి కుటుంబం నేత వృత్తి కోసం, ఉపాధిని వెతుక్కుంటూ కాగజ్ నగర్ వెల్లి అక్కడే స్థిరపడ్డారు. శ్రీతేజ్ తండ్రి మాటేటి ఏకాంబ్రం బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్య ద్వారా విజ్ఞానాన్ని సాదించాలి, విజ్ఞానంతోనే జీవితంలో ఎదురైనా ప్రతి ప్రశ్నకు నిటారుగా నిలబడి సమాధానం చెప్పాలనే సంకల్పం వారిది. విద్యార్థిగా,యువకునిగా, విద్యావంతునిగా, ప్రభుత్వఉద్యోగిగా, ఉద్యోగసంఘాల నాయకునిగా ఏ..దశలోనూ గుంపులో గోవిందలా..కాకుండా తనకంటూ ఓ..ప్రత్యేకమైన గుర్తింపును సాదించిన ప్రతిభాశాలి ఏకాంబ్రం. ప్రస్తుతం వారు గిరిజనసంక్షేమ గురుకులాల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా హైదరాబాద్ లో ఉన్నత ఉద్యోగంలో ఉన్నారు. మాటేటి ఏకాంబ్రం-పద్మజ దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం కాగా పెద్దకుమారుడు శ్రీకర్ హైదరాబాద్ లో గుగూల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు శ్రీతేజ్ అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభ చాటి మన తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపును సాదించిపెట్టారు.

**శ్రీతేజ్ విద్యాభ్యాసం సాగిందిలా...**

శ్రీతేజ్ తండ్రి మాటేటి ఏకాంబ్రం ఉద్యోగరీత్యా పలుప్రాంతాల్లో పనిచేయాల్సి రావడంతో ఆయన విద్యాభ్యాసం కూడా పలుప్రాంతాల్లో సాగింది. ప్రాథమిక విద్యాభ్యాసం కుమరంబీం జిల్లాలోని ఆసిఫాబాద్ లో, ఆ..తర్వాత ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ వరంగల్ లో ఎనిమిదవ తరగతి వరకు చదివారు. తొమ్మిది, పదవ తరగతులు ఎస్ఆర్ పాఠశాలలో చదివారు.ఇంటర్మీడియట్ శ్రీచైతన్య బాచుపల్లిలో, డిగ్రీ అగ్రికల్చర్ బిఎస్సీ పంజాబ్ లోని లౌల్లి ప్రొపేషనల్ యూనివర్సిటీలో పూర్తి చేసాడు. సంవత్సరంపాటు హైదరాబాద్ లో ఉద్యోగం చేసాడు. ఆ..తర్వాత ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ పలక్ నా లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసాడు. అదే యూనివర్సిటీ లో రెండు సంవత్సరాలపాటు ఉద్యోగం చేసాడు. అమెరికాలోని మిస్సిస్సిప్పి యూనివర్సిటీ రూ.60లక్షల ఫెలోషిప్ మంజూరు చేసి రిసెర్చ్ కోసం ఆహ్వానించడం జరిగింది. గతంలోనూ ఇటలీలోని దోహాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులోనూ శ్రీతేజ్ పాల్గొని ప్రసంగించారు. ఇంత చిన్నవయస్సులోనే వివిధ సందర్భాలు, సమావేశాల కోసం శ్రీతేజ్ 18దేశాలలో పర్యటించారు.

**ఆసక్తి, నూతన ఆలోచనలతో...**

ఎదగాలంటే ఎంచుకున్న రంగం పట్ల ఆసక్తి ఉండాలి, నూతన ఆలోచనలు ప్రతిక్షణం మనసులో కదులుతుండాలి అనేది శ్రీతేజ్ కు ఆయన తండ్రి ఏకాంబ్రం చెప్పిన తొలిపాఠం, ఆ..పాఠమే శ్రీతేజ్ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది... తల్లిదండ్రుల ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా ఆదర్శవంతంగా మాటేటి శ్రీతేజ్ ముందుకు సాగాలని, ఆయన భవిష్యత్తు మరింత తేజోవంతంగా ఉండాలని ఎంచుకున్న రంగంలో మరిన్ని మైలురాళ్లను దాటుకుంటూ, ఉన్నతశిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.

# సూర్య కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు



మరిపెడ,మార్చి 25,మేజర్ న్యూస్(సూర్య): విద్యుత్ స్తంభం పై కాసారం నుండి విడిపోయిన 11 కెవి లైన్ ను భూక్యా తండాలో క్షణ క్షణం...భయం భయం అనే వార్త సోమవారం సూర్య నేటి దినపత్రికలో రావడంతో కథనానికి స్పందించి స్థానిక విద్యుత్ అధికారులు గ్రామ సిబ్బంది మంగళవారం మార్మత్తులు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సూర్య దినపత్రికకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# సబ్సిడీలో వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తులు ప్రారంభం



ఇనుగుర్తి, మార్చి 25, మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ యాంత్రీకరణ ( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ ) పథకము ద్వారా 2024-25 సంవత్సరానికి గాను వివిధ వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో పొందుట కొరకు మహిళా రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తు చేసుకునే మహిళా రైతులు వ్యవసాయ భూమి యొక్క పట్టాదార్ పాస్ బుక్కు మరియు ట్రాక్టర్ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకునేవారు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ ధృవపత్రం,ఆధార్ కార్డు జిరాక్స్ లతో సంబంధిత దరఖాస్తు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.మహిళా రైతులలో సన్న,చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ పథకంలో ఇనుగుర్తి మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి 50 శాతం సబ్సిడీతో వివిధ రకాల పది పనిముట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 27-03-2025. కావున ఈ లోపు దరఖాస్తులను సమర్పించాలని పూర్తి వివరాల కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

# గీత కార్మికుడుని పరామర్శించిన కేజీకేఎస్ నాయకులు



దంతాలపల్లి,మార్చి 25 (సూర్య న్యూస్): మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన చిర్ర శ్రీను గౌడ్,కులవృత్తి చేస్తూ జీవనం కొనసాగించేవాడు. గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం కేజీకేఎస్ మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్ ఆధ్వర్యంలో గౌడ సంఘ నాయకుల అందరితో కలిసి శ్రీనును పరామర్శించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత వృత్తి రక్షణకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోజు రాష్ట్రంలో పదుల సంఖ్యలో గీత కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి ప్రమాదానికి గురైన గీత కార్మికునికి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో కూడా వైద్యం అందేలా చూడాలన్నారు.ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ప్రభుత్వం అందించే ఎక్స్గ్రేషియా ను తొందరగా అందించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు గుండగాని లింగయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులు అంతయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు సంపేట రమేష్ గౌడ్,కార్యదర్శి గుండ్ల యాకన్న గౌడ్,సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడు దొరపల్లి పాల్గొన్నారు

# మా ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా...?

## జాతీయ రహదారి వెడల్పు చేయాలని హాసన్ పర్తి లో అర్ధనగ్న ప్రదర్శన..




హసన్పర్తి, మార్చి25, మేజర్ న్యూస్ (సూర్య).రోడ్డు ప్రమాదంలో మా ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టించుకోదని నిరసిస్తూ హాసన్ పర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హాసన్ పర్తి జాతీయ రహదారిపై ప్రాణాలు పోతే పట్టించుకోరా.. ప్రశ్నిస్తూ ఫ్లెక్సీ తో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరి శంకర్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు వల్ల అనేకమంది జనాలు మృత్యువాత పడ్డారని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్న స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సార్లు రోడ్డు వెడల్పు విషయమై అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చిన పట్టింపు లేదన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిసి 10 సంవత్సరాలు దాటిన ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు వేసి డివైడర్ను ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు, ఎన్.హెచ్ అధికారులు ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెడల్పు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దాడి రాజు యాదవ్, దికొండ బిక్షపతి, ఎస్టి సుధాకర్, నలిగేటి సాంబయ్య, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ సుమంత్, వేల్పుల సాయి, పెద్దమ్మ క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# మిర్చి వేరి వస్తున్న కూలీలకు అవగాహన కల్పించిన ఎంపిడిఓ..

## ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి



పరకాల రూరల్ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మిర్చీ ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ నెల 31 వ తేదీన ఆర్థిక సంవత్సరం మగుస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని సూచించారు.ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద 12000 వస్తాయని కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని అన్నారు. వారితోపంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్ కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు రంజాన్ కానుక అందజేసిన బుర్ర దేవేందర్ గౌడ్..






నడి కూడ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి మార్చ్ 25 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గాదేపాక రాంమల్లు(రిక్షా) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందజేశారు. వ్యాపార వేత్త తాళ్లపల్లి రత్నాకర్ సహకారంతోఈ కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పిట్టల శ్రీను మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ లను పశువుల పాకలను పరిశీలించిన ఎంపీడీవో విమల





నడి కూడ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం ముస్తాలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈజీఎస్ ద్వారా ఏర్పాటుచేసిన నర్సరీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల మండల ప్రోగ్రాం ఆఫీసర్ విద్యావతి పరిశీలించారు. నర్సరీ లో మొక్కల పెంపకం పై పంచాయతీ కార్యదర్శి కి మరియు వన సేవకు కు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఈజీఎస్ ద్వారా చేపడుతున్న పశువుల పాకలను పరిశీలించి నాణ్యత పరిణామాలతో పశువుల పాకలు నిర్మించుకోవాలని ఈనెల మార్చి 31 లోపు పూర్తి చేయాలని నిర్మాణం చేపడుతున్న యజమానులకు తెలిపారు.

### 27న కెవిపిఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం

### - కన్వీనర్ బాణాల ఎల్లయ్య



మరిపెడ,మార్చి 25,మేజర్ న్యూస్(సూర్య):కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మరిపెడ మండల విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 27న మరిపెడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మరిపెడ కన్వీనర్ బాణాల ఎల్లయ్య తెలిపారు.మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పూలే,అంబేద్కర్ జన జాతర కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాట కార్యాచరణ అంశాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న,ఉద్యమ నిర్మాణ బాధ్యులు హాజరుకానున్నారు.ఈ సమావేశానికి కెవిపిఎస్ నాయకులు,సామాజిక కార్యకర్తలు, అభ్యుదయవాదులు, పాల్గొననున్నారు

## గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలి





### ఉపాధి కూలీలతో ముచ్చటించిన ఏపీఓ ఇందిర

### ఉపాధి హామీ కూలీలకు ఉచిత వైద్య పరీక్షలు

పరకాల రూరల్ మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పని సద్వినియోగం చేసుకోవాలని జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ప్రతి సంవత్సరం 100 రోజులు పూర్తి చేయాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి మాత్రమే వర్తిస్తాయని పరకాల మండల ప్రోగ్రాం ఆఫీసర్ ఇందిర అన్నారు. మంగళవారం పరకాల మండలం నాగారం మరియు పైడిపల్లి లక్ష్మీపురం మలక పేట గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న పనులను ఏపీఓ ఇందిర పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్కరూ 300 రూపాయలు కూలి వచ్చేలా పనిచేయాలని వారికి అవగాహన కల్పించారు. అనంతరం నాగారం పైడిపల్లి ఉపాధి హామీ కూలీలకు గ్రామ హెల్త్ ఆశా వర్కర్లు ఏపీవో ఇందిర సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది కూలీలకు మందులు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ భారతి ఫీల్డ్ అసిస్టెంట్లు గడ్డం కోమల పల్లె వేన చిరంజీవి గడ్డం విజయ్ రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి





### - సమస్యల వలయంలో ప్రభుత్వ బడులు


### - సమస్యల పరిష్కారం కోసం బహుజన బడిబాట కార్యక్రమం చేపట్టిన బీఎస్పీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### - ప్రభుత్వ బడులను కాపాడడమే తమ లక్ష్యం

### పల్లె ప్రశాంత్

కమలాపూర్ మార్చ్ 25 మేజర్ న్యూస్ సూర్య :- ప్రభుత్వ బడులను కాపాడడమే లక్ష్యంగా బహుజన బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల ద్వారా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేసేలా బీఎస్పీ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు బీఎస్పీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ తెలిపారు. మంగళవారం కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్ తో కలిసి సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నుండే ఎంతో మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లు గా ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. అలాంటి ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పూర్తిగా ప్రభుత్వాలు విస్మరించుకుంటూ వచ్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ వస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని రాజకీయ నాయకులుగా ఎదిగిన వారే ఇప్పుడు ఆ పాఠశాలలను విస్మరిస్తున్నారని వారే స్వయంగా ప్రైవేటు పాఠశాలలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ బడులను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నోడి పిల్లలను లేనోడి పిల్లలను ఒకే పాఠశాలలో విద్యను అభ్యసించేలా చట్టం తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవడమే లక్ష్యంగా బిఎస్పి బహుజన బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాల లలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం,ప్రత్యేక మరుగుదొడ్లు,సురక్షితమైన మంచి నీరు అందించాలన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో ఫైట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు మహేందర్ జీ,ఆత్యుచ్ కుమార్,వెంకన్న,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం..చర్చి ఫాదర్ మృతి





భీమదేవరపల్లి, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముల్కనూర్-ఎల్కతుర్తి ప్రధాన రహదారిపై అతివేగంగా దూసుకొచ్చిన టిప్పర్ (లారీ) కారును బలంగా ఢీకొట్టగా ఓ చర్చి ఫాదర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోదావరిఖనికి చెందిన కనకపూడి కరుణాకర్ (58) కరీంనగర్ లోని ఓ చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి హనుమకొండ నుంచి కరీంనగర్ కు హుస్నాబాద్ మీదుగా వెళదామని తన కారులో బయలుదేరాడు. ఈ క్రమంలో గోపాల్పూర్ క్రాసింగ్ సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్ కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అవడంతో కరుణాకర్ అందులోనే ఇరుక్కుపోయి, ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు, 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కారులో నుంచి బయటకు తీసి హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. లారీ డ్రైవర్ పరారీలో ఉండగా, మృతుడి కుమారుడు సిద్ధార్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



పెద్దవంగర, మార్చి 25, (సూర్య న్యూస్)మండలంలోని వద్దెకొత్తపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మేకల వీరయ్య (వయసు 84) మరణించారు. వీరే కుటుంబ సభ్యులను వివిధ పార్టీల నాయకులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.

## ఊకే రమేష్ కునివాళులర్పించిన టీజీ ఎటిఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం.



కొత్తగూడ, మార్చి 25 (మేజర్ న్యూస్ (సూర్య)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిజీ ఏటీఎఎఫ్ వర్కింగ్ప్రెసిడెంట్ఊకే కృష్ణవారి సోదరుడు ఊకే రమేష్ ఇల్లందు మసివాగు వాస్తవ్యులు ఇటీవల అనారోగ్యంతో కాలం చెందారు. మంగళవారం రోజున వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ జిల్లా ఏటీఎఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్య అతిథి మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, కబ్బాకుల రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. చుంచా రవీందర్ జిల్లా కార్యదర్శి గీతపెల్లి కృష్ణ బయ్యారం మండల ఏటీఎఎఫ్ టీజీ అధ్యక్షులు,కుంజ లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి.చాపల రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి. పూనం బాలరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి. వుండం నాగేందర్ రాష్ట్ర కోశాధికారి మరియు తదితరులునివాళులర్పించారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత .. కేసు నమోదు



శాయంపేట, మార్చ్ 25, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో ఎస్సై జక్కుల పరమేశ్వర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా శాయంపేట సెంటర్ వద్ద ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్సై పరమేశ్వర్ కథనం ప్రకారం మంగళవారం మండల కేంద్రంలో పెట్రోల్ నిర్వహిస్తుండగా మాందారి పేట నుండి మండల కేంద్రానికి అక్రమంగా ట్రాక్టర్ తో ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్లు ఆపి డ్రైవర్ ఇచ్చంతుల సునీల్ ను ప్రభుత్వ అనుమతి తో కూడిన పత్రాలు చూపించాలని అడగగా డ్రైవర్ సునీల్ లేవని చెప్పడంతో టీఎస్ 25 బి 15 39 నెంబర్ గల ట్రాక్టర్ ను డ్రైవర్ సునీల్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పెట్రోలింగ్ లో పాల్గొన్న సిబ్బంది ఏఎస్ఐ ఎం కుమారస్వామి, హెచ్ సి కే రవీందర్, పిసి ఆర్ సతీష్ పాల్గొన్నారు.

# సమయపాలనకు పంగనామం






### సమయానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రాని అధికారులు,సిబ్బంది

### నామమాత్రంగానే కార్యాలయాలు

### అందుబాటులో లేని అధికారులు,సిబ్బంది

ఇనుగుర్తి, మార్చి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నామమాత్రంగానే ఏర్పాటు అయిందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక బాలుర వసతి గృహంలో మండల ప్రజల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారులు కానీ సిబ్బంది గానీ ఉదయం 10:00 దాటినప్పటికీ సమయానికి కార్యాలయానికి రాకుండా సమయపాలనకు పంగనామాలు పెడుతున్నారు.అధికారులు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు వెనుతిరిగి పోతున్నారు.వేరే మండల అధికారులకు ఇక్కడ ఇన్చార్జిలుగా బాధ్యతలు అప్పగించడం వల్లనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని కావున ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నూతనంగా ఏర్పాటైన మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను, సిబ్బందిని కేటాయించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మానవతా విలువలతో మనిషి మహొన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం





### వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

హసన్పర్తి మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హసన్పర్తి మండల పరిధిలోని కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీ మహమ్మద్ అజీజ్ ఖాన్, హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, ఎమ్మార్వో, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

### ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ మధు కుమార్



శాయంపేట, మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామ కార్యదర్శులు చూసుకోవాలని, వేసవికాలం సమీపిస్తుండటంతో గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ మధు కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో ఫణి చంద్ర అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్ డబ్ల్యు ఎస్ డీఈఈ మధు కుమార్ పాల్గొని మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేతి పంపులు, పైప్లైన్లు,, ఓ హెచ్ఎస్ఆర్ నిచ్చెన మరమ్మతులు చేయాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న ఫండ్స్ ద్వారా పనులు చేయించుటకు ప్రపోసల్స్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

### 17,520 రూపాయల స్వాధీనం

### కేసు నమోదు చేసిన ఎస్ఐ పరమేశ్వర్





శాయంపేట, మార్చ్ 25, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మైలారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జె పరమేశ్వర్ తెలిపారు. ఆయన కథను ప్రకారం మైలారం గ్రామంలో చల్ల అమరేందర్ ఇంటిముందు ఆరుగురు వ్యక్తులు పేకాట ( ముదుముక్కలాట ) ఆడుతున్నారని అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లగా పేకాట ( ముదుముక్కలాట) ఆడుతున్న చల్లా అమరేందర్ రెడ్డి, నర్రా కుమారస్వామి, కన్నా చాణిక్య, జూపాక మహేందర్, దూదిపాల రాంరెడ్డి, జక్కుల కృష్ణమూర్తి వీరంతా మైలారం గ్రామానికి చెందిన వారికి కాగా వారిని పట్టుకుని, వారి వద్ద నుండి 17, 520 రూపాయలను, సెల్ ఫోన్లను, పేక ముక్కలను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఈ కేసులో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఏఎస్సై ఎం కుమారస్వామి, పిసి డి శ్రీనివాస్, ఎండి ఖలీల్, వి ఎస్ ఎస్ వి ప్రసాద్, కే రాజు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక





### ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి

దేవరుప్పుల మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య):పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. మంగళవారం మండలంలోని కామారెడ్డిగూడెం ముస్లిం సోదరులకు స్థానిక మజీద్ లో చింత రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తో పాటు ఇఫ్తార్ విందులు అధికారికంగా ఏర్పాటు చేసి షాది ముబారక్ తో పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచి వారిని గౌరవప్రదంగా చూసుకున్నారని కేసిఆర్ సర్వమతాలకు తోడ్పాటునందించారని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామరాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు ఇనయత్ రసూల్ మహమ్మద్ గనీమియా జాకీర్ రసూల్ షబ్బీర్ రబ్బానీ ఖాజా నసీరుద్దీన్ మౌలానా యూసఫ్ పాషా ఇస్మాయిల్ యాకూబ్ పాషా అజీత్ పాషా రాజ్ మహమ్మద్ రహీమ్ పాషా హుసేన్ ముస్లిం సోదరులు స్థానిక నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తులను సర్వే చేసి ధ్రువీకరించాలి



### రేషన్ కార్డు దరఖాస్తులను సర్వే చేసి ధ్రువీకరించాలి

### తహసిల్దార్ సత్యనారాయణ

శాయంపేట, మార్చి 25, మేజర్ న్యూస్ సూర్య : పంచాయతీ కార్యదర్శులు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి తిరిగి రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సర్వే చేసి ధ్రువీకరించాలని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీవో ఫణి చంద్ర అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా పాలనలో గ్రామసభలలో కొత్త రేషన్ కార్డుకు 2148 రేషన్ కార్డులు ఆడింగ్ 1246 మొత్తం కలిపి 3394 దరఖాస్తు వచ్చాయని, దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు యూజర్ ఐడి లాగిన్ ఇచ్చామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు దరఖాస్తుదారులను సర్వే చేసి ధ్రువీకరించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి లాగిన్ లో ఎవరైనా రేషన్ కార్డులో సభ్యుని పేరు చేర్చుకుంటే నూతనంగా చేర్చుతారని, కొత్తగా వివాహమై పేరు డిలీట్ కాకుండా ఉంటే డిలీట్ చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగికి గనుక రేషన్ కార్డు ఉంటే తొలగించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన



భీమదేవరపల్లి, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య):ప్రజా పాలన, గ్రామసభ, మీసేవ పోర్టల్ లో వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులను నేటి నుంచి పరిశీలించనున్నట్లు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ మేరకు బుధవారం నుంచి రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని అధికారులు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల కోసం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 3,295 దరఖాస్తులు రాగా, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ యాప్ లో దరఖాస్తుల విచారణ చేపట్టనున్నారు. అనంతరం రెవిన్యూ ఇన్స్పెక్టర్, తహసిల్దార్ వాటిని పరిశీలించి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. కొత్త వారితో పాటు ఇప్పటికే రేషన్కార్డు ఉన్నవారికి సైతం స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు సమాచారం.

# ఎంపీడీవో కార్యాలయంలో తనిఖీలు చేసిన జెడ్పి సీఈవో

తరిగొప్పుల మార్చి 25 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల ఎంపీడీవో కార్యాలయాన్ని జెడ్ పి పి సీఈవో మాధురి కృష్ణచంద్ర సాహూ ఇటీవల విడుదలైన నిధుల గురించి వారు క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించు ఈ సంవత్సరం ప్రభుత్వం విడుదల చేసిన అభివృద్ధి నిధుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు అధికారులు సమయపాలన పాటించి విధుల పట్ల నిబద్ధతో అంశాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సూపరిండెడ్ ఉమామహేశ్వర్ ఎంపీడీవో దేవేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ అమ్మకాలు చేపడితే ఊరుకునేది లేదు
## సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్
## రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు

నెల్లికుదురు మార్చి 25మేజర్ న్యూస్(సూర్య)అక్రమంగా ఏ వ్యాపారాలు చేసిన,అక్రమ అమ్మకాలు చేపట్టిన ఊరుకునేది లేదనిసివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్ అన్నారు.మంగళవారం మండలంలోనిఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు.అనంతరంవిలేకరులతో వారు మాట్లాడుతూలబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు,జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణాచేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వేడికి చల్లదనపు పరిష్కారాలు




వరంగల్ ,మార్చి 25 మేజర్ న్యూస్ సూర్య, ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక ఆఫర్లు ఫ్లిప్‌కార్ట్ వేసవి వేడిని తట్టుకోవడానికి వినియోగదారులకు ప్రత్యేక డీల్స్‌ను అందిస్తోంది. 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' పేరుతో ప్రారంభించిన ఈ ప్రచారం, చల్లదనపు ఉత్పత్తులను ఆకర్షణీయమైన రాయితీలతో అందిస్తోంది.వేడి వల్ల గృహాల్లో ఎదురయ్యే అసౌకర్యాన్ని హాస్యంతో మిళితం చేస్తూ, ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ (మార్చి 26%-%31) లో భాగంగా ఎయిర్ కండిషనర్లు, విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్లు, కూలర్లు వంటి ఉత్పత్తులను తక్కువ ధరలతో అందిస్తోంది. రూ. 26,490 నుంచి ఏసీలు, రూ. 1,999 నుంచి ఫ్యాన్లు, రూ. 3,999 నుంచి కూలర్లు లభిస్తున్నాయి.ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ, సూపర్‌కాయిన్స్ డీల్స్ వంటి అదనపు ప్రయోజనాలతో, వినియోగదారులు మరింత పొదుపు చేసుకునే అవకాశం ఉంది. ఫ్లిప్‌కార్ట్ మార్కెటింగ్ హెడ్ ప్రతీక్ శెట్టి మాట్లాడుతూ, "వేసవి వేడిని తగ్గించడానికి సరసమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందించడం మా లక్ష్యం" అని తెలిపారు.

# మంత్రి పొన్నం ను కలిసిన కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు



భీమదేవరపల్లి, మార్చి 25(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దేవాదుల నార్త్ కెనాల్ లోకి నీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూడాలని మంత్రిని కోరారు. ధర్మసాగర్ నుంచి దామెర వరకు వేస్తున్న త్రాగునీటి పైప్ లైన్ ను కొత్తపల్లి గ్రామానికి కూడా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ముల్కనూర్ ఎస్బిఐ నుంచి కొత్తపల్లి మీదుగా దామెర వరకు మంజూరైన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శిక బాబు, కొంగల ఆదిరెడ్డి, గంజి వీరయ్య, మేకల ఐలయ్య, మీస మహేష్, మండల మహేందర్, మేకల సదానందం, నడిగోటి నరేష్, బోనాల దేవేందర్, మీస లింగమూర్తి ఉన్నారు.

## రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క లను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి మార్చ్ 25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఇటీవల తెలంగాణ శాసనసభ సమావేశాల్లో పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యపై ప్రస్తావించారు. ఆ ప్రాంత ప్రజలు గణనీయంగా ప్రయాణించే పాలకుర్తి బస్టాండ్ తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధి అవసరం ఉందని అసెంబ్లీలో సమర్థంగా మాట్లాడారు.ఈ అంశంపై దృష్టి పెట్టి, హైదరాబాద్‌లోని వారి క్యాంప్ కార్యాలయంలో రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో ఎమ్మెల్యే బస్టాండ్ అభివృద్ధి అంశాన్ని మంత్రి పొన్నం కు వివరించగా, మంత్రి సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదేవిదంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కని హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.పాలకుర్తి నియోజకవర్గం లో గ్రామీణ తాగునీటి సరఫరా శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని శాఖ పరిధిలో చేపట్టబడ్డ పనుల్లో రూ. 2 లక్షలకుపైగా విలువ ఉన్న పనులకు మాత్రమే టెక్నికల్ క్యూసీ పెట్టాలని, రూ. 2 లక్షలు లోపు పనులకు క్యూసీ పెట్టకూడదని మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే యశస్విని విన్నపాన్ని మంత్రి సీతక్క సానుకూలంగా పరిగణించి, సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ చర్యల ద్వారా చిన్న స్థాయి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యే అవకాశముంది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి మద్దతుగా ఎమ్మెల్యే గారి చొరవ ప్రజల్లో విశ్వాసం పెంచుతుంది..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, తదితరులు, ఉన్నారు.

# ఉపముఖ్యమంత్రి బట్టిని కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి మార్చ్ 25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వం బి ఆర్ యస్ హయాంలో మంజూరు అయ్యి ఆగి ఉన్న అభివృద్ధి పనులు కొనసాగించాలని మంగళవారం అసెంబ్లీ కి వెళ్లి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థికశాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అసెంబ్లీ లో ఉన్న ఛాంబార్ లో కలిసి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను తెలిపి వినతిపత్రం అందజేశారు. అలాగే



ఇరిగేషన్ మినిస్టర్ ఛాంబర్ లో అక్కడి అధికారులను కలిసి రైతులు సాగు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు అని ఇప్పటికే వేల ఎకరాలు ఎండిపోయాయని ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగు నీళ్లు అందియాల్సిందిగా కోరటం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.